చందమ్మ కథ

SL No 551

[illegible]

ఓమ్.

—:o:—

శ్రీమన్నారు [illegible]

శ్రీ మహాదేవి [illegible]



చందమ్మకథ

[illegible]

శ్రీ [illegible]

[illegible]

[illegible]

శ్రీ [illegible]

[illegible]

[illegible]

—

[illegible] ముద్రాక్షరశాల.

[illegible]పట్నం.

ఆరు పైసలు | 1910. | వెల 6 పైసలు.



శ్రీ జ్ఞానమాంబ

శ్రీ జ్ఞానమాంబ



శ్రీకృష్ణా మండలమునకు మండనాయమానంబగు విజయవాటి (బెజవాడ) యను పేరుచే బరగు పురవరంబున నివసించియుండు మహాపుణ్యాత్ములును సుజన విధేయులు సకల సద్గుణ సమేతులునై పూర్వాచారవిధియు చందంబున శబ్దంబు తెఖ్యాంబునేతి విలసిల్లుచు పార్వతీ పరమేశ్వరులోయన దనరారు శేషమాంబా సుబ్బరాయలగర్భంబున ముత్తెపుచిప్పయందు ముత్యాంబునుంబోలె మన్మథ నామ సంవత్సర వైశాఖ శుద్ధ ౧౨ ఆదివారమున (5-5-1895) జనన మొందిన శ్రీ జ్ఞానమాంబ యొక్క చారిత్రము వినిన వారికిని జదివినవారికిని సకలకార్యములగలుగుట యట్లుండగా మోక్షమార్గప్రవర్తనియై పరమానందమును గలిగింపకమానదు. జ్ఞానమాంబ యాతల్లిదండ్రుల పూర్వజన్మతపఃఫలంబని చెప్పనొప్పు. ఈమె తల్లి మొట్టమొదట సంతానంబు లేమిచే గొంతచింతిల్లి తత్పుర పర్వతాగ్రమున వేంచేసియున్న శ్రీకనక దుర్గాంబను సేవించిన నాతల్లి స్వప్నమందు గాన్పించి నాపేరున బిలచెదవేని నీకు సంతానంబుగలుగునని వరంబిచ్చి యంతర్ధానంబు నొందె. అంతకొన్నినాళ్లకు నామెగర్భంబుదాల్చి యాబిడ్డం గనెను గానియీమె కనకదుర్గావరప్రసాదయనుమాట యితర

మూర్ఖ్య జనప్రోత్సాహ వచనములచేత మరచి మరియొక పేరుబెట్టిరి. ఆపేరు బెట్టినతోడనే బిడ్డ పాలుగుడువక పొర్లుట యు నూరక పోరుబెట్టి యేడ్చుటయు మొదలగు చెడుచిన్నెలు గన్పట్ట నాతల్లితిరిగి జ్ఞప్తికి దెచ్చుకుని శ్రీకనకదుర్గాంబయను పేరుబెట్టి పిలువనారంభింపగా శిశువేడుపుడిగి పాలుద్రావి దినదిన ప్రవర్ధమానయగుచు తలిదండ్రులకును తదితరులకును నీమె కనక దుర్గా వరప్రసాదయని తోచుచు పరమానంద మును నయనోత్సవమును గలిగించసాగెను. ఈబాలికకు పది మాసముల వయస్సువచ్చియు రాకమున్నె స్పష్టముగామాట్లా డుటకును నడచుటకును నారంభించినది. ఈమె చిన్నతనంబు [illegible] బాలికలతో నాటపాటలక్పు జనక సదా స్వా మికైంకర్యకార్యముల నాటలుగాను దేవునిస్తోత్రములుపాటలు గాను గొని కాలము గడపుచు సత్యము ధర్మము నీతి భూత దయ మొదలగు సుగుణ సంపత్తి గల్గి యనుదినము జననీ జనకుల పాదపద్మముల కభివందనమొనరించుచు పరస్త్రీ పురుషుల తోబుట్టువులవలె భావింపుచు నల్లారు ముద్దుగా బెరుగుచుండెను.

ఇట్లుండ నొకనాడు కొన్ని యిబ్బందుల చేత తల్లి శాకీకాయుమని తనకాజ్ఞాపింపగా నాయాజ్ఞ శిరసావహించి కాచి పిదప పరికించి చూడగా నందులోనొక చచ్చిన పురుగు కనబడుటచే మిగుల వ్యాకులత చెంది యానాడంతయుభోజన

పానాదుల మాని చింతిల్లసాగెను. ఆహా! యేమీయీబాలికా మణి భూతదయ! యిందువలన యీమె 'సత్వసము' రాలనియు కరుణానిధి యనియు భూతదయగలిగిన దనియు జెప్పటకు సందియమేమి? ఎప్పుడు నట్టి కొమార్తెను విడచియుండ జాలని కారణము చేత తల్లిదండ్రు లాబిడ్డను, జదువుటకు బడికి బంపక కొంత కాలము వృథాపుచ్చగా తొమ్మిదవ సంవత్సరము చే నాక్రమింపబడిన యాబాలిక యొకనాడు తల్లికడ కేగి అమ్మా నాకు చదువు చెప్పింపుమని వేడగా కూతురు కోరిక నెరుగుచు తలంపుతో నామె చదువరి యగుటచే నింట నే యక్షరాభ్యాసము జేసెను. అట్టు లక్షరాభ్యాసము జేసిన పదునేను దినములకే చూచిన పుస్తకంబెల్ల యనర్గళముగా చదువుటకును జెప్పిన దానినెల్ల నిరాఘాటముగా వ్రాయుటకును నేర్చెను. ఎప్పుడేసంగతి విన్నను ఎప్పుడేసంగతి జదివినను శిలాశాసనంబు రీతిగా మనఃఫలకంబున లిఖించియేయుంచును. ఉగ్గుబాలలో నేమి గలపి బోసినదియు జెప్పనట్టి జ్ఞాపకశక్తి గలిగియున్నది. ఆబాలిక తెలివిని జ్ఞాపకశక్తి నిగూర్చి వినినవారును కనిన వారును ఆశ్చర్య మగ్నులు గాకపోరు. అంతియేగాక యేకసంతగ్రాహియని పేరువడసి కవితానైపుణ్యముగాంచి నీకడుపున కవీశ్వరి జనించునని తనతల్లికి తన తాతగారు సదా పఠించుచుండు నాశీర్వచన మమోఘము జేసెను. ఎంపైన హరికథలు జరుగుచున్నను స్వామిభజనలు

సాగుచున్నను నెంతదూరమైన వేసట లేక జనుచు నీశ్వరజ్ఞాన ముగలిగి యాశ్చర్య పర్యా లగపడిన భగవత్స్వరూపములు గా నెంచి నమస్కరించుచు, సర్వజన పూజనీయమై యుండి బీద సాదలయెడ గనికరముగలిగి సామర్థ్యంబు కొలది ద్రవ్యంబుచే తృప్తులంజేయుచు, వేదాంత గ్రంథముల సర్వదా పఠింపుచు నిరంజనుడు నిరాకారుడు నిర్గుణుడు నిరాలంబనుడు త్రిగుణాతీతుడు నిగమగోచరుడు నగు యాభగవంతుని మహిమ గొనియాడుచు దన్నుజేరిన వారలకు భక్తిజ్ఞాన విషయంబులను బోధింపుచు ప్రపంచాతీతయై పన్నెండవ యేట శ్రీరంగావధూత గారి ప్రియశిష్యులగు శ్రీసీతారామావధూత గారిని దైవ యోగంబున గాంచి వారిని పరమ గురువులుగా భావించి శుశ్రూష సలిపెను. పిమ్మట తల్లిదండ్రులు వివాహ మ్మొనర్చిరిగాని యాబాలిక ప్రాపంచిక సౌఖ్యమును గోరక సర్వ సంగపరిత్యాగంబు జేసి పదమూడు సంవత్సరముల వయస్సు వచ్చియు రా[illegible]మునుపే సన్యసించి నిజజ్ఞానాధిక్యముచే తన గురువువలన జ్ఞానమాంబయని పేరు పెట్టబడెను. ఈబాలికారత్నము శ్రీరంగావధూత, శ్రీసీతారామావధూతల చారిత్రముల పద్య కావ్యములుగా వ్రాసినది. అహా! యేమియీ బాలిక సుగుణ సంపత్తి! కొంచపు కాలములో స్వానుభవంబుచేతనే నఖండవిద్యనేర్చి మహాజ్ఞానియైన యామె యదృష్టమేమి! యీమెతలిదండ్రుల పుణ్యమేమి! అజ్ఞానాంధకారమునబడి నల్లాడు మానవులకు, యీ మహానీయురాలి పుణ్య చరిత్రము ముక్తి మార్గ ప్రదర్శిని గాదె!

ఆత్మూరి రామమోహన రాయ్.
గుంటూరు.

ఓం.

శ్రీ సీతారామావధూత సద్గురవేనమః.



శ్రీ సత్యవతి చందమ్మ.



కం॥ శ్రీమిద్ధవెడి, సత్యవతీ
సేవించవె చంద్రమాంబ వేగముగను నీ
నామము దలచిన భక్తుల
కేమహీనును జూపెదమ్మ హే చందమ్మా॥

కథా ప్రారంభము

శుభమె చందమ్మా శుభమె చందమ్మా — చందమ్మ
శుభమైన నీకథకు అభయమిమ్మమ్మా — చందమ్మ


ధరణి బందరుకోట పురము నందునా చందమ్మ
మేలైన పోలాటి తిప్పలోనమ్మా చందమ్మ
గాడి చిన్నబ్బికడసారి కూతురుగా చందమ్మ
వీరమ్మగర్భాన జనన మైనదిగా చందమ్మ
ఆరుగురి తోబుట్టువమ్మ చందమ్మా చందమ్మ
జవానుసుందరంబైన బాలికా మణిగా చందమ్మ
పూర్ణచంద్రుని బోలు పోలతి నెమ్మోమూ చందమ్మ
తిలపుష్పముల గేరు కలికినాసికమూ చందమ్మ
శ్రీకారముల బోలు చెలియకర్ణములుగా చందమ్మ
కమలాక్షి మీనాక్షి కలికి ఘనకాక్షి చందమ్మ
శంఖమును బోలునే జనని కంఠంబూ చందమ్మ
ముద్దులు గుల్కేటి ముదిత కరములుగా చందమ్మ
అందమ్ములొలికేటి హస్తపాదములుగా చందమ్మ
నీలవర్ణపుఛాయనిర్మల పుఛాయా చందమ్మ
కుందనపు బొమ్మవలె అందములు గుల్కా చందమ్మ
ఎన్నగా శక్యమే యీ చక్కదనమూ చందమ్మ
బంగారు బొమ్మవలె శృంగార బాలా చందమ్మ
జని యించె తలిదండ్రి జన్మ పుణ్యమునా చందమ్మ
పుట్టినా బిడ్డకు పొందుగానపుడు చందమ్మ
చందమ్మయను నామ మందముగ బెట్టి చందమ్మ
ప్రేమతోడుత వారు పెంచుచుండగనూ చందమ్మ

ఐదేండ్ల ప్రాయమున నతి భక్తితోడా చందమ్మ
తనయీడు బాలలను తాఁజేసి కొచ్చి చందమ్మ
చిన్ని చేతుల తోడ పన్నుగా నపుడూ చందమ్మ
బొమ్మరిండ్లను గట్టి పొందుగా తానూ చందమ్మ
అలరుచు ముద్దుగా నలికెనచ్చోటా చందమ్మ
అలికినింట్లో తాను చిలకరించెనుగా చందమ్మ
హరియనే విగ్రహము నందొకటి నిల్పి చందమ్మ
పసుపు కుంకుమ బాలబాగుగా దెచ్చీ చందమ్మ
పూలుబుక్కాముతో పూజ జేసెనుగా చందమ్మ
ఈరీతి నర్చనల నింపుగా జేసీ చందమ్మ
నైవేద్యమిడి తాను నయ మొప్పగానూ చందమ్మ
అల్లరిచేయకుడి పిల్లలారనుచూ చందమ్మ
ధ్యాననిష్ఠను తాను పూని మేల్కాంచీ చందమ్మ
ఫలహారములు తోడి బాలలకు బెట్టి చందమ్మ
అత్యంతభక్తిమై నానంది మొప్పా చందమ్మ
సుగుణమణియై ధాత్రిసొంపుమీరగనూ చందమ్మ
వెలుగుచునుండె నేవేళ నీబాలా చందమ్మ
అమృత బిందువు లొల్కు నతిశాంతి పల్కుల్ చందమ్మ
అలరాజ హంసనడ కతిదివ్యనడకా చందమ్మ
అరయతాసాక్షాత్ పరదేవి వోలే చందమ్మ
తేజరిల్లుచునుండె దేదీప్యముగనూ చందమ్మ

అతిధర్మవర్తనం బతివనర్తనమూ చందమ్మ
అత్యంత నిర్మలంబైన సద్బుద్ధీ చందమ్మ
సుజనాగ్రగణ్యయా సుదతి యీజగతి చందమ్మ
పరమపావన శీల వసుధను సుశీలా చందమ్మ
సద్గుణ మణులకే చక్కనౌ నెరవూ చందమ్మ
పరపురుషులను సోదరులుగానెంచూ చందమ్మ
కన్నెత్తి జూడదే కాంతనెవ్వరికీ చందమ్మ
వనితాగణంబుకే వన్నె తెచ్చెను— చందమ్మ
దేవతాంశ జన్మైన దివ్యనాతిగదా చందమ్మ
బీదసాదలనెప్పు డాదరించునుగా చందమ్మ
భూతదయ యెక్కువే పుణ్యవతి కెపుడూ చందమ్మ
ఏకమత్యంబుగల యమలమానినిగా చందమ్మ
వాదభేదములేని పరమ సతితాను చందమ్మ
జీవహింసనుతల్లి జేయ దెన్నటికీ. చందమ్మ
దూషణను భూషణను రోసియుండెనుగా చందమ్మ
ఇట్టిసుగుణములచే యిలవెల్గుచుండగా చందమ్మ
ఏమంచువర్ణింతు మీమెసుగుణములూ చందమ్మ
అజునకైనను తరమె నిజముగా బొగడ చందమ్మ
ఈభాతినుండగా నీబాలకపుడూ చందమ్మ
తల్లిదండ్రాదులు కొల్లగా తామూ చందమ్మ
పూని బందరు కోట పురముంగోపలనూ చందమ్మ

ఒకపరమ భక్తునకు నొసగిబాలికనూ చందమ్మ
చిన్ననాటనె పెండ్లిజేసి రతివేడ్కా చందమ్మ
పెద్దయైకాపురము యొద్దికను జేయూ చందమ్మ
విమలియై సమ్బద్ధి వృద్ధిగాంచగనూ చందమ్మ
తనువుతో మోక్షేచ్ఛ తగవృద్ధి పొందా చందమ్మ
మచిలీపురమున గల మహాత్ములకడకునూ చందమ్మ
ఏగివారి సుబోధ బాగుగావినుచూ చందమ్మ
ఈమెయోగానికి వారు యేగుచుందుగా చందమ్మ
ఇట్లుగాకొన్ని నెల లేగనొక నాడూ చందమ్మ
రంగావధూత యను శృంగారమూర్తి చందమ్మ
సుజ్ఞాన పూర్ణుడా సుజన పూజితునీ చందమ్మ
ఆయార్య సమాజ మందుతా గాంచీ చందమ్మ
అలవారి విజ్ఞాన యధికమును జూచీ చందమ్మ
నిశ్చయిగా వీరు తన సద్గురువులని యెంచీ చందమ్మ
త్రికరణంబుగ వారి సేవ జేయగనూ చందమ్మ
రంగావధూతయును రంగుగానఘుడూ చందమ్మ
ఈమె దివ్య గుణముల నెంచి వీక్షించీ చందమ్మ
మహిలోన నీనాతి మహిమతా నెరిగీ చందమ్మ
బాగుగా నీమె యే పరమగురువనుచూ చందమ్మ
ఎల్లపుడు వారీమె యింటికే తెంచి చందమ్మ
తలిబిడ్డలరీతి తగమెలగుచుండూ చందమ్మ

ఈమెయెడ గురు భావ మిలవారి కుండూ చందమ్మ
వీరియెడ గురుభావమీారమణి కుండూ చందమ్మ
ఒకవేళ చందమ్మ యొనరుగా తానూ చందమ్మ
ఏదేని మంత్రంబు నెరిగించుడనుచూ చందమ్మ
రంగావ ధూతలను పొంగుచు నడుగా చందమ్మ
మంత్రమేమియు రాదు మాత నాకినుచూ చందమ్మ
ఆనాడె త్రోవలో నరుగుచుండగనూ చందమ్మ
పొందుగా పరాశక్తి పూజాక్రమంబూ చందమ్మ
మంత్రసహితంబుగా మార్గంబులోనా చందమ్మ
ఒక కాగితంబులో నొప్పంగా వ్రాసీ చందమ్మ
దొరకగా రంగావ ధూతతానపుడూ చందమ్మ
ఆమోదమొందుచు యామంత్రమహిమా చందమ్మ
చందమ్మ కెరిగించి చాలగా తానూ చందమ్మ
ఆదిశక్తియె యీామె యనుచు భావించీ చందమ్మ
అలచందమాంబనే యాశక్తికీతీ ... చందమ్మ
తొడరి తారంగావధూత పూజించే చందమ్మ
ఈరీతిగా పూజ లిరువురును చేయా చందమ్మ
ఘనమైన మహిమలు గాన్పించెనపుడూ చందమ్మ
వాలాయముగ కొంత కాలమే గగనూ చందమ్మ
సంసార భ్రమలేక సంచరించుటలూ చందమ్మ
లోక గోలలు మదిని లేకయుండుటలూ చందమ్మ



ఏ వేళ పరమార్థ స్త్రోత్రములు...
ఈలాటిచర్యలను నెంచి పాటించీ చందమ్మ
బంధువర్గంబెల్ల బాగుగా జూచీ చందమ్మ
సహించ లేకనే మహిలోన వారూ చందమ్మ
ద్వేషమును బూనియతి రోషమున తామూ చందమ్మ
ఎంతేని మాటలను పంతంబు తోనూ చందమ్మ
గట్టిగాపగ చేత తిట్టి నాగానీ చందమ్మ
కోపించి పినతండ్రి కొట్టి నాగానీ చందమ్మ
ఎదిరించి మాటాడ దించ లేని యునూ చందమ్మ
అణువైన కోపించు కొనలేదామె శక్తీ చందమ్మ
ఎవరు కోపించినా యెన్నెన్నియనినా చందమ్మ
అతియోర్పుతోనుండు అట్టి చందమ్మా చందమ్మ
ఎప్పటికీతినే యొప్పుగా తానూ చందమ్మ
ధైర్య సాహసములకు తల్లిపుట్టిల్లో చందమ్మ
గుణశూన్యమైనట్టి స్త్రీజాతి ధన్యమతి చందమ్మ
పరమాత్మ యనె బిరుదు బడసెనా దేవీ చందమ్మ
కొంత కాలంబైన యంతలోపలనూ చందమ్మ
కొద్దిప్రాయమునందె కోమలొప్పగానూ చందమ్మ
దేహంబు చాలించె దేవి చందమ్మా చందమ్మ
ఖ్యాతిగారంగావధూత తానపుడూ చందమ్మ
చందమ్మ పోల్కెతో చక్కగా ననవీ చందమ్మ

వేడుకను వ్రాయించె విగ్రహంబొకటీ — చందమ్మ
సుందరంబైనట్టి మందిరమునందూ — చందమ్మ
ఏటయేటను తాను యింపుమీరగనూ — చందమ్మ
ఉత్సవంబులు జేసె నుత్సాహముగనూ — చందమ్మ
చిరకీర్తితో ధాత్రి చెన్ను మీరగనూ — చందమ్మ
నిలిపించుచుండెనే వేడ్కలలరగనూ — చందమ్మ

మంగళహారతి

కీర్తన — రాగం — నాదనామక్రియ — ఆదితాళం.

జయజయ హారతులీయమ్మా—ఘన—జయశీల సత్యచందమ్మా

1. ఘనమైన దారి • వాసిని గనరని
దూషణ భూషణ • నోసి యుండిన తల్లి ॥జయ

2. పరాకు సేయక • దురాశ మానము
విరాగవిశేషక • సేవిన మాతల్లి ॥జయ

3. క్రోధాది శత్రువుల • నోడక సంసార
తాపము పై శాంతిని • చేపట్టిన తల్లి ॥జయ

4. శ్రేయమని గురు శిష్య • న్యాయమున నాట్యమాని
బాయక పరలోక సుఖమును • మాయను దాటిన తల్లి ॥జ

5. సరిలేని ఆర్యస • మాజములందున
విరివిని గనినది • మురియుచుకొనిన తల్లి ॥జయ

6. సదురు జైదుకుతోని • కదుగును గనుగొని
చెదరక ముదమును • పదిలపరచిన తల్లి ! ॥జయ॥

7. ధరణి బంధనము లొట్ల • పారి పెద్ద సిగ్గుల్
పరమాత్మ యందు • నిలుచు కొనిన తల్లి ॥జయ॥

సంపూర్ణము

ప్రకటన

శ్రీరంగావధూతల వారి దివ్య జీవితము

జ్ఞానబోధ (మోక్షదాయకము) 0-4-0

* విజ్ఞానామృతము (భక్తి జ్ఞాన వైరాగ్యములను బోధించును) 0-1-0

* శ్రీమహాదేవి సత్యవతి చంద్రమ్మకథ 0-0-6

జ్ఞానోదయడైరీ (ఇది అన్ని సంవత్సరములకు నుపయుక్తమై మహాత్ముల జ్ఞానవాక్య పూరితమై మోక్షదాయకమగు డైరీ ... 0-6-0

పరసాధని పటము 0-0-3

ఈదిగువ పొత్తములు త్వరలో అచ్చునందు వెలువడును,

* కాళీప్రసాదిని; 0-1-0

కుమారసుగుణ బోధిని (బాలురకు హితోపదేశము) 0-1-0

శ్రీరంగావధూతల వారి అనుభవ జ్ఞాన కీర్తనలు, బోధ 0-2-0

వలయువారు అత్తూరి రామమోహనరావు గుంటూరు లేక అత్తూరి జగన్మోహనరాయ్, బందరు అని వ్రాసి తెప్పించుకొన వలయును.

* ఈమార్కు వేయబడిన పొత్తములు శ్రీజ్ఞానమాంబచే రచియింపబడె.